
క్లుప్తంగా

పుస్తకావిష్కరణ



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలీకి చెందిన రచయిత, తెలుగు ఉపాధ్యాయుడు సిద్దోజు శ్రీనివాసాచారి రచించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పుస్తకాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లో సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. జాతర ప్రాశస్త్యం, చరిత్ర, సమాచారాన్ని పుస్తక రూపంలో ముద్రించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు సన్మానం



పర్వతగిరి : ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌నాయక్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం శాలువాతో సన్మానించారు. తొలుత ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర, అత్తి రేవతికుమార్, సరోజన, లచ్చునాయక్, కుందూరు వెంకట్‌రెడ్డి, మోహన్‌నాయక్, ఇనగంటి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఐ రమణమూర్తికి..



నర్సంపేట రూరల్ : స్థానిక టౌన్ సీఐ రమణమూర్తిని బీఆర్‌ఎస్ పట్టణ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముల శ్రీధర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు సాలయ్య, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన లహరికి..



సంగెం : కానిస్టేబుల్‌గా ఎంపికైన మండల కేంద్రానికి చెందిన రావుల లహరిని, ఆమెను ప్రోత్సహించిన ఆమె భర్త నరేశ్‌ను ఎంపీపీ కళావతి సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. లహరి కానిస్టేబుల్‌గా ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏదైనా సాధించాలనే తపన, పట్టుదల ఉంటే పెళ్లి, కుటుంబం అడ్డంకులు కావని లహరి నిరూపించిందని తెలిపారు. లహరిని ఆదర్శంగా తీసుకుని మహిళలు లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, సీసీ బొజ్జ సురేశ్, యూత్ నాయకుడు పులి రాజశేఖర్ తదితరులు లహరిని అభినందించారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన హోంగార్డుకు..



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్న మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన చిదురాల జ్యోతి కానిస్టేబల్‌గా ఎంపికైన క్రమంలో ఆమెను ఎస్సై ఎం.భరత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. జ్యోతిని పోలీసు సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్సై సీతారాములు, కానిస్టేబుళ్లు శంకర్, శ్రీనివాస్, కుమార్, హోంగార్డులు కోటి, కృష్ణ, సునీల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులతో ఆర్థికాభివృద్ధి



రాయపర్తి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులతో కూలీలు ఆర్థికాభివృద్ధి సాధించొచ్చని ఎంపీడీఓ గుగులోతు కిషన్‌నాయక్ తెలిపారు. మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులను సోమవారం ఆయన సందర్శించి మాట్లాడారు. పనులను మండలానికి చెందిన కూలీలందరూ తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



నర్సంపేట : నివాళులర్పిస్తున్న నాయకులు



దుగ్గొండి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



నర్సంపేట రూరల్ : నినాదాలు చేస్తున్న నాయకులు



గీసుకొండ : శోభాయాత్ర నిర్వహిస్తున్న నాయకులు



వర్ధన్నపేట : కొత్తపల్లిలో..



నల్లబెల్లి: రేలకుంటలో నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గవ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆరె కుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, మలహర్‌రావు, గోపాల్‌రావు, మనోహర్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యువదళ్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదనంతరం పాఖాల సెంటర్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి ప్రతాప్, డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, కౌన్సిలర్లు రాంబాబు, మినుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఏబీవీపీ నర్సంపేట నాయకులు అయోధ్యకు వెళ్తూ మార్గమధ్యలో మధ్యప్రదేశ్‌లోని బోపాల్ రైల్వేస్టేషన్‌లో నర్సంపేటకు చెందిన భజరంగ్ దళ్ కార్యకర్త అన్నం శ్రీకాంత్ పేపర్ చార్ట్‌పై వేసిన శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, వెలగందుల రాజు, ఆదిత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలీలో ఆరె కులస్తులు శివాజీ మహరాజ్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ చౌక్ వద్ద మహా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తిమ్మాపురం రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని రేలకుంట, రుద్రగూడెం గ్రామాల్లో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. రేలకుంటలో శివాజీ విగ్రహానికి ఆ సంఘం మండల అధ్యక్షుడు నాగంపెల్లి కిరణ్‌కుమార్, రుద్రగూడెంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు లకిడే శివాజీ నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. రుద్రగూడెంలో శివాజీ జీవిత చరిత్రపై 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, ప్రధానోపాధ్యాయురాలు సుగుణ, ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు కుసుంబ రఘుపతి, కొల్లురి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్ ఖన్నా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే జీవితంలో ఉన్నతి



జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

పర్వతగిరి : విద్యతోనే జీవితంలో ఉన్నతి సాధించగలమని ఎంఈఓ చదువుల సత్యనారాయణ, కేశవపట్నం తహసీల్దార్ జోగినపల్లి అనుపమ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1987–88 విద్యా సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన విద్యార్థులు ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని వేదమంత్రోచ్చారణల నడుమ వారు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడారు. పాఠశాలను ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రభుత్వ సహకారంతో కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. స్కూల్ పూర్వ విద్యార్థి, కేశవపట్నం తహసీల్దార్ అనుపమ మాట్లాడుతూ చదువులకు పేదరికం అడ్డంకి కాదన్నారు. క్రమశిక్షణ, ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరగలరని చెప్పారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లింగారెడ్డి, జెడ్పీ ప్రధానోపాధ్యాయుడు బండి రమేశ్, ఉపాధ్యాయుడు పాక రమేశ్, హరిలాల్, పూర్వవిద్యార్థులు పట్టాపురం ఏకాంతంగౌడ్, చీమల భిక్షపతి, రఘువీర్, శ్రీధర్, మధుపాల్‌రావు, సత్యనారాయణ, కొమురయ్య, శోభారెడ్డి, లక్ష్మి, ఝాన్సీరెడ్డి, హైమావతి, సరస్వతి పాల్గొన్నారు.

అనాథలకు సేవలు అభినందనీయం



అనాథ బాలలతో సారంగపాణి తదితరులు

వర్ధన్నపేట : అనాథ బాలలకు బాలవికాస సాంఘిక సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి తెలిపారు. మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన అనాథ బాలల జన్మదిన వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. బాలవికాస ఆధ్వర్యంలో అనాథ బాలలను చేరదీసి ఆశ్రయం కల్పించడంతోపాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షణీయమన్నారు. సమాజంలోని ప్రతీఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకుని అనాథలను ఆదుకోవాలని చెప్పారు. అనంతరం బాలలకు రూ.5 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో పంజా కల్పన, కౌన్సిలర్ తోటకూరి రాజమణి, మాజీ ఎంపీపీ కన్నం స్వరూప, బాలవికాస ప్రోగ్రాం మేనేజర్ లత, ప్రతినిధులు రాణి, ఫాతిమా, సుకన్య, రమ, ఉపేంద్ర, శోభ, అనురాధ, స్వాతి పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



ప్రచారం చేస్తున్న కృష్ణవేణి, సభ్యులు

నర్సంపేట రూరల్ : మండలంలోని నాగుర్లపల్లి, మాధన్నపేట గ్రామాలలో త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను, మాఘ మాసం ప్రత్యేకతను ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ సోమవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ త్రైత సిద్ధాంగ భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి, సభ్యులు రజిత, వీరస్వామి, లలిత, సుమలత, సుష్మ, హేమలత, పాపక్క, నవ్యశ్రీ, రేఖ, స్వరూప, వీరలక్ష్మి, సారయ్య, హిందు, ధనలక్ష్మి, చిన్మయి దొర, హర్షవర్ధన్, ఆర్యవర్ధన్, ధన్వికా రవి, కావ్య, హర్షిత్ కుమార్ పాల్గొన్నారు.

నేడు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు



వర్ధన్నపేట : మండల కేంద్రంలో నేడు (మంగళవారం) సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు గిరిజన నాయకుడు భీమానాయక్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం తహసీల్దార్ విజయసాగర్‌ను సోమవారం కలిసి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందచేసింది. భీమానాయక్ మాట్లాడారు. సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తిని చాటేలా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాలోతు చిట్టిబాబు, ఆంగోతు శ్రీధర్, బానోతు వెంకట్రాం, గుగులోతు దేవేందర్, మాలోతు దేవేందర్, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభ.. 4 ఉద్యోగాలు



రాయపర్తి : గిరిజన విద్యార్థి ప్రతిభ చాటి ఏకంగా 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. వివరాలిలా.. మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన భూక్య రమేశ్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేశాడు. గతేడాది జరిగిన గురుకుల ఉద్యోగ అర్హత పరీక్ష రాశాడు. ఇటీవల ఫలితాలు వెలువడగా రమేశ్ డిగ్రీ, జూనియర్ కళాశాల, పాఠశాలతోపాటు జనరల్ జూనియర్ కళాశాలలో లైబ్రరీ సైన్స్ ఉద్యోగం సాధించాడు.

గూడూరు ఎస్సైగా నగేశ్

గూడూరు : గూడూరు ఎస్సైగా సీహెచ్.నగేశ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టాడు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై రాణాప్రతాప్ ఇటీవల జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యాడు.

గ్రామ దేవతలకు పూజలు



నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బొడ్రాయి, హనుమాన్, పోచమ్మ ఆలయాల వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గందె శ్రీలత, సర్పంచ్ మల్లాడి కవిత, మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్య దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఔదార్యం

పర్వతగిరి : మండలంలోని ఇస్లావత్‌తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేశ్‌నాయక్ ఔదార్యం చాటుకున్నారు. ఆ తండాలో సర్కస్ చేయడానికి వచ్చిన సిద్దిపేట జిల్లా లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమాని రవి–స్వప్న దంపతుల కూతురు సంధ్య ఆదివారం మృతి చెందగా వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలోని మార్చురీలో ఉన్న చిన్నారి మృతదేహాన్ని రమేశ్‌నాయక్ సోమవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం చిన్నారి మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించేందుకు అవసరమైన ఖర్చు కోసం డబ్బులు అందించారు. బాధిత కుటుంబానికి గ్రామస్తులు 50 కేజీల బియ్యం సాయంగా అందజేశారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని ఆరెపల్లి (హ)కి చెందిన తిప్పారపు శ్రీకాంత్ అస్వస్థతతో బాధపడుతుండగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్ సోమవారం ఆర్థికసాయం అందజేశారు. తొలుత శ్రీకాంత్‌ను బాలకిశోర్ పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం మర్రెడ్డి, ఎంపీపీ భీమగాని సౌజన్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు సాయిలి ప్రభాకర్, కొమ్ము శ్రీకాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది దొంతి సాంబయ్య గౌడ్‌ను అతడి తల్లి కొమురమ్మ ఇటీవల మృతి చెందిన క్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ సోమవారం పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గొడిశాల సదానందం, మచ్చిక రాజు, మద్దెల సాంబయ్య, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి

గూడూరు: మండలంలోని అయోధ్యపురంలోని పురాతన శివాలయ ప్రాంగణంలో జరిగిన తవ్వకాల్లో సోమవారం నంది విగ్రహం బయటపడింది. రెండు సంవత్సరాల క్రితం అదే ప్రదేశంలో గ్రామస్తులు జరిపిన తవ్వకాల్లో సనాతన శివాలయ ఆనవాళ్లు కనిపించాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం అందించారు. తిరిగి మళ్లీ అదే ప్రదేశంలో నంది బయటపడడంతో దేవాదాయ శాఖ అధికారులకు తెలియజేశారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత విగ్రహం బయట పడిన ప్రదేశాన్ని సందర్శించారు. అక్కడ గతంలో లభించిన శివలింగంతోపాటు నంది విగ్రహాన్ని ఒక చోటికి చేర్చి గ్రామస్తులు పూజలు చేశారు. దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ చేసి, ఇక్కడ ఆలయ పునర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని కవితకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్యగౌడ్, గాదె ఆగారెడ్డి, బొల్లం సాంబమూర్తి, తులసీరాం, కంకటి ముక్తీశ్వర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమిలో తహసీల్దార్ విచారణ



విచారణ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది

రాయపర్తి : మండలంలోని బంధనపల్లిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనృసింహస్వామి ఆలయ భూమిలో తహసీల్దార్ శ్రీనివాస్ సిబ్బందితో సోమవారం విచారణ చేపట్టారు. సర్వేయర్‌తో కలిసి భూములను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తహసీల్దార్‌తో మాట్లాడారు. ఆలయానికి చెందిన 10.9 ఎకరాల భూమిపై ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించడం సరికాదన్నారు. ఆలయానికి చెందిన సదరు భూమిని కౌలుకు ఇచ్చి తద్వారా వచ్చే డబ్బుతో ఏటా ఉత్సవాలు నిర్వహిస్తామని గ్రామస్తులు తహసీల్దార్‌కు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడారు. కోర్టు ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెవ్వ సత్యనారాయణ, అధ్యక్షుడు మంద అశోక్, ప్రధాన కార్యదర్శి గుగులోతు భాస్కర్, ముఖ్యసలహాదారు కొడగాని రమేశ్, దాసూరి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ దీప్లానాయక్, నాయకులు చెవ్వ సంపత్, కొడగాని ఉమ యాదగిరి, పసులాది రాజయ్య, కొడగాని కిష్టయ్య, ఎల్కపల్లి రమేశ్, చెవ్వళ్ల రమేశ్, చెవ్వ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణను నిర్లక్ష్యం చేయొద్దు



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

● డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్

దుగ్గొండి : విధి నిర్వహణలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి విధులకు హాజరు కాని వారికి గైర్హాజరు వేశారు. అనంతరం సిబ్బందితో సమీక్షించారు. ఆస్పత్రికి వస్తున్న గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు వయస్సులైన చిన్నారుల సంఖ్యపై అడిగి తెలుసుకున్నారు. టీకాలు వేయడంపై ఆరాతీశారు. తదనంతరం ఆయన మాట్లాడారు. పీహెచ్‌సీకి వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అవకాశం ఉన్న మేరకు నార్మల్ డెలివరీలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రమైన తాగునీరే ప్రాణాధారం

వర్ధన్నపేట : పరిశుభ్రమైన తాగునీరే మనిషికి ప్రాణాధారమని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దల జాన్ తెలిపారు. మండలంలోని చెన్నారంలో ప్రగతి సేవా సమితి, హైదరాబాద్‌కు చెందిన సెహత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి నాణ్యత ప్రమాణాలు, అంటువ్యాధులు, నీరు కలుషితం అవడం వల్ల వచ్చే వ్యాధులపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సెహత్ ఫౌండేషన్ విద్యార్థులు మందుల హర్ష, రాజ్ వంశీ మాట్లాడారు. ఫ్లోరైడ్ నీరు తాగడం వల్ల చాలా మంది ఎముకల సంబంధిత వ్యాధులకు గురౌతున్నారని తెలిపారు. తాగడానికి శుభ్రమైన నీటిని మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. గురువుల సహకారంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో నీటి నిర్వహణ, మంచినీరు తాగేందుకు అవలంభించే మార్గాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చినట్లు చెప్పారు. గైనకాలజిస్టు డాక్టర్ ప్రీతి దయాల్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు రోజూ తప్పనిసరిగా 4 లీటర్ల మంచినీరు తాగాలని సూచించారు. మున్సిపల్ లేదా గ్రామ పంచాయతీ నీటిని ఫిల్టర్ చేసుకుని తాగాలని చెప్పారు. నీటిని నిల్వ చేసేందుకు కుండలు, బిందెలు, రాగి పాత్రలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం ఏమాత్రం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ గద్దల రామ్మూర్తి, గ్రామ పెద్దలు జన్ను రామారావు, శాంతికుమార్, జీవన్‌బాబు, పాస్టర్ అశోక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్టపై పిచ్చిమొక్కల తొలగింపు



పనులు ప్రారంభిస్తున్న లోడీ సంస్థ ప్రతినిధులు

చెన్నారావుపేట : లోడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామంలోని బురకరాయిని కుంటపై ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను, పిచ్చిమొక్కలను జేసీబీ సాయంతో సోమవారం తొలగించారు. అనంతరం నెంబర్–3 కాలనీ నుంచి మత్తయి చెలక మీదుగా పెద్ద చెరువులోకి వరద నీరు చేరేలా కాల్వ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కోఆర్డినేటర్లు నాగేశ్, మల్లారెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్లు రమేశ్, శ్రీనులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయ జనార్దన్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్, సభ్యులు మంచోజు వెంకటేశ్వర్లు, పానుగంటి ప్రభాకర్, మంద సదానందం, మంద అయిలయ్య, మంద జంపయ్య, ఆల్వాల లక్ష్మీనర్సు, పానకంటి వంశీ, జక్కు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



రాయపర్తిలో చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు, మైలారం, రాయపర్తి, తదితర గ్రామాల్లోని మహిళలకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి మాట్లాడారు. మహిళలకు ప్రభుత్వం, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తీగల సాయిలు, మచ్చ రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ కుంట రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, నాయకులు అఫ్రోజ్ ఖాన్, సోడెపు శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, పెండ్లి మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిట్స్‌లో నార్త్ ఈస్ట్ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ (బిట్స్)లో నార్త్ ఈస్ట్ స్టూడెంట్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అభినందించారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు శ్యాంసుందర్, హరిహరన్, సంపత్‌కుమార్, భానురేఖ, ఏఓ సురేశ్, కోఆర్డినేటర్ నారాయణ, తదిరతులు పాల్గొన్నారు.